'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

'సారే' జహాసే అచ్ఛా!

శ్రీశైల్ రెడ్డి పంజుగుల
90309 97371

'కులమూ, మతమూ పిచ్చి మెండుగా ఉన్న రేవంత్ రెడ్డి, ఆయనను ఆడించే చంద్రబాబు సహా తెలంగాణ మేలు కోరేవారి ముసుగులో ఉన్న వారందరూ కలిసి మిడుతల దండు వలె మీదపడుతున్నరు. తెలంగాణ వస్తే కరెంటు కష్టాలు తప్పవని వెక్కిరించినవారు... ఇపుడు కాంగ్రెస్ రూపంలో ఆ వెక్కిరింతలను నెరవేర్చే కుతంత్రంలో ఉన్నరు. తెలంగాణపై పగ తీర్చుకోవాలని తహతహలాడుతున్నరు...'

'బంగాళాఖాతంలో ధరణిని కలిపి వెనుకటి పెత్తందారీ పాలనకు తలుపులు బార్లా తీయాలని చూస్తున్నడు రేవంత్‌రెడ్డి. పూటకో కీచులాటతో పుణ్యకాలం గడిపేసే కాంగ్రెస్ అరాచక పాలన వస్తే... మేనకోడలు పెండ్లికి మొహం చాటేసే మేనమామ లెక్క కల్యాణలక్ష్మి సాయం అందనివ్వడు, ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలుండవు, పుట్టిన బిడ్డకు కిట్ అందదు, బడికెళ్లే కాలంలో రుచికరమైన శ్రేష్ఠమైన అల్పాహారం అందదు...

పై వాక్యాలు నేను ఇదే 'వేదిక' పేజీలో, 2023, నవంబర్ 22న రాసిన వ్యాసంలోనివి. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ పట్ల బహుపరాక్ అంటూ నాడు తెలంగాణ సమాజాన్ని హెచ్చరించిన. అవన్నీ ఈరోజు నిజం అవడానికి కారణం నాకు జ్యోతిష్యంలో ప్రవేశం ఉండటం కాదు, తెలంగాణ ఆత్మ ఉండటం; రేవంత్ రెడ్డి వికృత మనస్తత్వం, కాంగ్రెస్ పార్టీ అరాచకం గురించిన అంచనా ఉండటం!

Write hard and clear about what hurts- మనను బాధించే, అతలాకుతలం చేసే విషయాల గురించి తీవ్రంగా, స్పష్టంగా రాయాలని అంటరు ఎర్నెస్ట్ హెమింగ్వే. నేడు తెలంగాణ పడుతున్న బాధ గురించి, అతలాకుతలమైన మన జీవితాల గురించి మనం తప్పక ఆలోచించాలె. ఈన గాచి నక్కల పాలైన చేను గతి పట్టింది ఈ రోజు తెలంగాణకు.

పుట్టినప్పటి నుంచి కాటికి పోయేవరకూ ప్రతి ఒక్కరికీ ఉండే అన్ని అవసరాలు తీర్చడం కోసం నిరంతరం పనిచేసిండు తండ్రిలాంటి మన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్. దేశంలోనే ఎవరి ఊహలకూ అందని ఎన్నో విధాన నిర్ణయాలు తీసుకున్నరు, విజయవంతంగా అమలుచేసిన్రు తన పదేండ్ల పాలనలో. ప్రత్యర్థి బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉండి మనకు ఎలాంటి సహకారమూ అందించకపోయినా వెనుకడుగు వేయలేదు. పిల్లల భవిష్యత్తు కోసం ఒక్కొక్క పైసా కూడబెట్టే ఇంటి పెద్ద లాగా వ్యవసాయం, పరిశ్రమలు, సేవారంగం పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి సంపద సృష్టించిండు. ఆ సంపదను సవ్యంగా, సమర్థవంతంగా అందరికీ పంచిండు. నిరుపేదలకు ఇంకా ఎక్కువ పంచిండు. కాబట్టే నేడు కేసీఆర్ పదే పదే ప్రజలకు యాదికి ఒస్తున్నడు. అయ్యో సారును పోగొట్టుకుంటిమే అని వలపోస్తున్నరు. సారే రావాలి, కారే కావాలి అంటున్నరు. 'సారే' జహాసే అచ్ఛా అంటున్నరు. తెలంగాణ పల్లెల్లో ఇదే మార్మోగుతున్నది, పాటలుగా మాత్రమే కాదు, ఆకాంక్షల రూపంలో కూడా.

"Telangana needs to be re-invented. Telangana needs to be re-oriented"- అన్నరు సీఎం కేసీఆర్ 2018 'ఇండియా టుడే' సదస్సులో. సర్వనాశనమైన తెలంగాణను మళ్లా నిలబెట్టడానికి కాలికి బలపం కట్టుకొని తిరుగుతున్నరు.

అసలు తెలంగాణ పొడ గిట్టని; ఇంకా చెప్పాల్నంటే తెలంగాణ పుట్టుకనే గిట్టని నరేంద్ర మోదీ పార్లమెంట్ సాక్షిగా ఎన్నోసార్లు విషం కక్కిండు మనపైన. ద్వేషం తప్ప మరొకటి తెలియని cold blooded పార్టీ బీజేపీ. యుగాల నాటి భరతవర్ష సామరస్య సంస్కృతిని, సమభావనను బొందపెట్టి మనుషులను వారు వేసుకునే బట్టలను బట్టి, తినే తిండిని బట్టి, కొలిచే దేవుడిని బట్టి విభజిస్తూ ఒకరిపై ఒకరిని ఉసిగొల్పుతూ పబ్బం గడుపుకొంటున్నది. పేదరిక నిర్మూలన, నిరుద్యోగం పెచ్చరిల్లుతూ ఉంటే పట్టించుకోరు కానీ కోటిన్నర లక్షల అప్పు చేసి తన మిత్రులకు పంచిపెడుతున్నరు. పన్నెండు లక్షల కోట్లు సంపన్నులకు బెయిల్ అవుట్ ప్యాకేజీలు ఇచ్చిన్రు. ఇదేమని అడిగితే ఈడీ, ఐటీలను ఉసిగొల్పుతున్నరు. ప్రత్యర్థి పార్టీల ముఖ్యమంత్రులను సైతం జైలుకు పంపుతున్నరు. ఎన్నికల కమిషన్, విజిలెన్స్ కమిషన్, కొండొకచో న్యాయవ్యవస్థ కూడా వీరికి వంతపాడటం దురదృష్టకరం. ఉత్తర భారతదేశం నేడు దుర్భర దారిద్ర్యంలో; మితిమీరిన జనాభాతో; పెచ్చరిల్లిన పేదరికం, నిరుద్యోగంతో కునారిల్లుతున్నది. అందుకు ఏకైక కారణం ఆయా బీజేపీ రాష్ట్ర ప్రభుత్వాలు. మతం మత్తులో తమను ముంచి, పేదరికంలో తోసింది వీరే అని గ్రహించిన ఉత్తర భారతీయులు నేడు తిరగబడుతున్నరు. బీజేపీ గ్రాఫ్ వేగంగా పడిపోతున్నది. కాబట్టే ఆ పార్టీ దక్షిణ రాష్ట్రాలపై పడ్డది.

కేసీఆర్ పాలనలో దేశ జీడీపీకి ఎక్కువ కంట్రిబ్యూట్ చేసింది తెలంగాణ రాష్ట్రం. సమర్థమైన జనాభా నియంత్రణతో మనముంటే, నేడు అదే శాపంగా మనకు పార్లమెంట్ సీట్ల పెంపు చేయడం లేదు. పార్లమెంట్‌లో మన వాణి వినిపించకుండా, వినిపించినా పీలగా ఉండేలా పన్నాగం పన్నుతున్నది బీజేపీ. సమాఖ్య వ్యవస్థలో కేంద్ర, రాష్ట్ర సంబంధాలు బాగుండి, అందరికీ అభివృద్ధి-సంక్షేమంలో సముచిత వాటా దక్కే విధానానికి బీజేపీ దూరం. గుప్పెడు మంది కోసమే పనిచేసింది బీజేపీ పదేండ్ల తమ పాలనలో. రైతులు, నిరుపేదలు అంటే ఆ పార్టీకి అసహ్యం! వారిని బిచ్చగాళ్లుగా భావిస్తది కాబట్టే కష్టాల్లో ఉన్నపుడు ఇచ్చే ఊరటను కూడా వడ్డీతో సహా వసూలు చేయాలనుకునే గుజరాతీ వ్యాపార మనస్తత్వమే ఎన్డీయే డీఎన్ఏ!

ఎంత విషాద స్థితి మన తెలంగాణది. సహిద్దామా వీరిని? భరిద్దామా ఈ అరాచకం? నికార్సయిన తెలంగాణ బిడ్డలు, ముఖ్యంగా యువత ఆలోచించాలె. నివురుగప్పిన మన చైతన్యం మళ్లీ ఎగిసిపడాలె. కుల, మత, కుట్ర రాజకీయాలకు తెర దించాలె. వాటిలో అందెవేసిన రెండు జాతీయ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలె.

కేసీఆర్ చెప్పే ఎన్నో అంశాలు గమనిస్తే మీకు స్పష్టంగా అర్థమవుతుంది వారి వ్యాపార ధోరణి. ఒక సారి కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కేసీఆర్ 'రైతు బంధు' గురించి చెప్తే, కేంద్రమంత్రి అన్న మాట మీరు ఇచ్చిన డబ్బును వారు ఎన్ని ఇన్‌స్టాల్‌మెంట్లలో తిరిగి చెల్లిస్తరు?. ఇదీ వారి సహృదయం!! మరొక మంత్రి పీయూష్ గోయల్ నూకల బియ్యం పంచండి మీ ప్రజలకు. వారు తింటరు అన్నరు. ధరల పెరుగుదలపై ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెటకారాలకు లెక్కే లేదు. రైతుల మోటర్లకు మీటర్లు పెట్టకపోతే మీకు అప్పులు పుట్టకుండా చేస్తమని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించింది మోదీ ప్రభుత్వం! మన రాష్ట్ర అభివృద్ధికి అడ్డుకాలు పెడుతూ మరొకవైపు రాజకీయంగా దెబ్బతీయాలని ఎన్నో కుట్రలు చేసింది. తన ప్రభుత్వాన్ని పడదోయాలని వచ్చిన బీజేపీ అధిష్ఠాన దూతలకు కేసీఆర్ చిప్పకూడు తినిపించారనే కక్షతో ఆయన కుటుంబంపై పగబట్టింది. అయినా వెరవకుండా రెండు జాతీయ పార్టీలతో యుద్ధం చేస్తున్నది బీఆర్ఎస్.

ఒకవైపు అసమర్థ, అవినీతి, అరాచక కాంగ్రెస్ మరొకవైపు భ్రష్ట, నికృష్ట, మతపిచ్చి బీజేపీ. తెలంగాణను సర్వనాశనం చేస్తూ ఒకరు, దేశాన్నే ద్వేషగుండంగా మారుస్తూ మరొకరు! వీరిరువురి పట్లా అప్రమత్తంగా ఉండాలె, తెలంగాణను కాపాడుకోవాలె. పదేండ్ల వెలుగు జిలుగుల పాలన మళ్లీ రావాలె. అత్యధికంగా బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంట్‌లో ఉండాలె. తెలంగాణ సొంత పార్టీ అయిన బీఆర్ఎస్ ఎవ్వరితోనైనా కొట్లాడి మనకు రావాల్సినవి తెస్తది.

2011లో పిడికెడు మందితో ప్రయాణం మొదలుపెట్టి, శూన్యం నుంచి సునామీ సృష్టించి, రాష్ట్రాన్నే సాధించిన నాయకుడు; సకల జనుల సమష్టి కృషితో తెచ్చుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన పాలన అతిత్వరలోనే తిరిగి రావాల్సిన అవసరం ఉన్నది. మన జీవితాలు పూర్తిగా చితికిపోకముందే మారాకు వేయవలసి ఉన్నది.

420 మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి అబద్ధాలన్నీ అయిపోయి, ప్రజల తిరుగుబాటుకు అసహనానికి గురై బూతులకు దిగుతున్నడు. వాటిని ప్రసారం చేసే మీడియాను దబాయిస్తున్నడు. కేసీఆర్ పాలనపై విషం చిమ్మడంలో కాంగ్రెస్ పార్టీకి నాడు వంతపాడిన మేధావులు నేడు మౌన సమాధిలో ఉన్నరు. ప్రగతిభవన్ విలాసాలంటూ అన్యాయపు ఆరోపణలు గుప్పించిన్రు. సచివాలయంపైనా అధమ స్థాయి ఆరోపణలు చేసిన్రు. నేడు అక్కడే కూచొని పాలిస్తున్న సీఎం, డిప్యూటీ సీఎంలు అద్దం ముందు నిలబడి తమ అబద్ధాలను తలచుకుంటూనే ఉంటరు. నాడు తాము విమర్శించిన అధికారులనే నేడు కీలక పదవుల్లో కూచోబెట్టిన్రు. రెండు ప్రమాదాలు జరిగినై కాంగ్రెస్ వల్ల ఒకటి, కేసీఆర్ అభివృద్ధి-సంక్షేమాల పాలనకు ముగింపు; రెండు, ఏ ఆరోపణలు చేసి, కేసీఆర్‌ను ప్రజాకంటకుడిగా చిత్రించి, అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన్రో వాటిని మరిచి అసలైన లోక కంటకులుగా ప్రవర్తించడం. హక్కుల గురించి ప్రశ్నిస్తే చెప్పుతో కొడతమని కేసీఆర్ పాలనలో ఏ మంత్రీ అనలేదు; ప్రాజెక్టులలో నిండుగా నీళ్లున్నా కేసీఆర్‌ను దోషిగా నిలబెట్టే కుట్రతో పొలాలను ఎండబెట్టిన్రు. ఉద్యమకారులను జైళ్లకు పంపుతున్నరు. పల్లె-పట్నం తేడా లేకుండా అంతటా కరెంటు కోతలు. పౌండ్రక వాసుదేవుడిలా తానే అసలైన ఉద్యమకారుడిని అని పోజు కొడుతున్న రేవంత్‌రెడ్డి కోతలు! వీటిని సహిస్తున్న మేధావి వర్గం!

ఎంత విషాద స్థితి మన తెలంగాణది. సహిద్దామా వీరిని? భరిద్దామా ఈ అరాచకం? నికార్సయిన తెలంగాణ బిడ్డలు, ముఖ్యంగా యువత ఆలోచించాలె. నివురుగప్పిన మన చైతన్యం మళ్లీ ఎగిసిపడాలె. కుల, మత, కుట్ర రాజకీయాలకు తెర దించాలె. వాటిలో అందెవేసిన రెండు జాతీయ పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలె.

ప్రాంతీయ అస్తిత్వం నిలబెట్టాలె. రేపు ఈ సమయానికి మొదలయ్యే ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలే గెలువాలె. ప్రజల ప్రతినిధి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలె. ప్రజా శత్రువులతో కేసీఆర్ బలంగా కలబడాలంటే... మీ కోసమే తలపడాలంటే... కేసీఆర్ గెలువాలె. అదే తెలంగాణ గెలుపు; రేపటి మేలి మలుపు. సారుపై అకారణ కోపం మాని, మన కోసం ఆయనకు మద్దతు పలకాలె. నిజంగా చెప్తున్న 'సారే' జహాసే అచ్ఛా!

ఉట్టికెగరలేనమ్మ కొత్త హడావుడి

టంకశాల అశోక్

ఉట్టికెగరలేనమ్మ స్వర్గానికి ఎగరజూసిందన్నట్టు, తెలంగాణ ప్రజలకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో దారుణంగా విఫలమైన కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గత కొద్ది రోజులుగా మరిన్ని అలవిగాని హామీలనిస్తున్నారు. ఈ గురువారం నాడు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో రాహుల్‌గాంధీ తెలంగాణతో పాటు దేశ ప్రజలకు ఇచ్చిన హామీలను, ఈ నెల 3వ తేదీన తెలంగాణ కోసమంటూ విడుదల చేసిన ప్రత్యేక మ్యానిఫెస్టోను గమనించండి.

ఒకవైపు గ్రామాలకు, పట్టణాలకు చెందిన అన్నివర్గాల ప్రజలు కూడా అసెంబ్లీ ఎన్నికల హామీలు గాలికిపోయాయని హోరెత్తుతున్నారు. అబి లెక్కచేయని రాహుల్, రేవంత్‌లు తమ హామీలలో ఇప్పటికే అత్యధిక భాగం అమలుచేశామని అబద్ధాలు చెప్తూ మీడియాలో అడ్వర్టయిజ్‌మెంట్లు కూడా ఇస్తున్నారు. అబి చాలదన్నట్టు ఇప్పుడు మరికొన్ని హామీలివ్వడం, ప్రజలకు మసిబూసి మారేడు కాయ చేయడం కాదు సరికదా వారికి పుండు మీద కారం చల్లినట్టుగా ఉంది.

ముందుగా తెలంగాణ హామీలను చూసి, తర్వాత ఇతర విషయాలకు వెళదాం. రాహుల్‌గాంధీ చెప్పిన దాని ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో హామీ ఇచ్చిన విధంగా మహిళలకు నెలకు రూ.2500 ఇవ్వడం, ఆ సొమ్ము వారి ఖాతాల్లో జమకావడం ఇప్పటికే మొదలైపోయింది. ఆరింటిలో ఐదు అమలు చేశామని ముఖ్యమంత్రి అంటుండగా, రాహుల్‌గాంధీ మరొక అడుగు ముందుకువేసి మొత్తం ఆరింటినీ అమలుచేసినట్టు ప్రకటించారు. భర్తీ అయిన 30 వేల ఉద్యోగాలు కేసీఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చినవని స్వయంగా నిరుద్యోగులు స్పష్టం చేస్తుండగా, కాదు కాదు తామే ఇచ్చామని ముఖ్యమంత్రి రెండు రోజులకొకసారి అంటున్నారు. రాహుల్‌గాంధీ కూడా సరూర్‌నగర్ సభతో సహా పలు సందర్భాలలో తెలంగాణ యువతకు అదే మాట చెప్పున్నారు. ఇదేవిధంగా వంట గ్యాస్, విద్యుత్తు ప్రస్తావనలు చేశారు. కాంగ్రెస్ మాట ఇచ్చిన రైతు భరోసా ఎకరానికి రూ.7,500 కాగా, పాత లెక్క ప్రకారం రూ.5,000 మాత్రమే ఇవ్వడం, అది కూడా అందరికి చేరకపోవడం, కౌలురైతులు, వ్యవసాయ కూలీల జోలికి అసలు పోకనే పోవడం వంటివన్నీ రాహుల్‌గాంధీ సరూర్‌నగర్‌లో మరిచిపోయి, అందరికీ రైతుభరోసా ఇచ్చేశామన్నారు. డిసెంబర్‌లో తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ తన భరోసా అని అప్పుడు నమ్మించిన రాహుల్, ఇప్పుడేమో ఆగస్టు 15 అంటూ రేవంత్ వలెనే కొత్త గడువు చెప్తున్నారు. తెలంగాణ ప్రజల కోసం ఢిల్లీలో సైనికుడిగా పనిచేసేందుకు సిద్ధమని, అసెంబ్లీ ఎన్నికల ప్రచార కాలంలో వలెనే సరూర్‌నగర్‌లో మరొకమారు ప్రతిజ్ఞలు చేశారు.

దీనంతటిలో ఆసక్తికరమైన విషయాలు రెండున్నాయి. ఆరు గ్యారెంటీలలో ఐదు అమలు చేశామంటున్న ముఖ్యమంత్రి గాని, మొత్తం ఆరూ అమలైపోయాయంటున్న రాహుల్ గాని, సదరు ఆరింటిలో గల మొత్తం 13 అంశాలలో ఏదేది అమలైందో, ఎంతవరకో ఆడిటింగ్ తరహాలో లెక్కలను ప్రజల ముందు ఒక్కసారైనా, పొరపాటున అయినా ఉంచడం లేదు. ఆ పని ఇంత కాలం చేయలేదు. ఇప్పుడు లోక్‌సభ పోలింగ్ పూర్తిగా సమీపించిన తర్వాతనైనా చేయడం లేదు. సరూర్‌నగర్ సభ ఆ విధంగా గడిచిపోయింది. ఆసక్తికరమైన రెండు విషయాలలో ఇది ఒకటి కాగా, 6 హామీల 13 అంశాలు భవిష్యత్తులోనైనా ఎప్పటివరకు అమలుచేస్తారో కనీసం అబద్ధపు మాటగానైనా చెప్పటం లేదన్నది రెండవది. ఎట్లాగూ ఇన్నిన్ని అబద్ధాలు చెప్తున్నారు. పనిలో పనిగా మరొకటి రెండు అబద్ధాలు ఆడితే పోయే సొమ్మేమిటో అర్థం కాదు. రుణమాఫీకి ఆగస్టు 15 కొత్త తేదీ అన్నట్టు (అది అమలుకావడం, కాకపోవడం అట్లుంచి) 13 హామీలకు కూడా కొత్త తేదీలు ఏవైనా చెప్పవచ్చు గదా. హామీల వైఫల్యంపై ప్రజల విమర్శల ఒత్తిడి తీవ్రతలో ఆ మాట తట్టడం లేదేమో తెలియదు. అది నిజమైతే వారి పట్ల సానుభూతి చూపాలి.

ఎట్లాగూ ఇన్నిన్ని అబద్ధాలు చెప్తున్నారు. పనిలో పనిగా మరొకటి రెండు అబద్ధాలు ఆడితే పోయే సొమ్మేమిటో అర్థం కాదు. రుణమాఫీకి ఆగస్టు 15 కొత్త తేదీ అన్నట్టు (అది అమలుకావడం, కాకపోవడం అట్లుంచి) 13 హామీలకు కూడా కొత్త తేదీలు ఏవైనా చెప్పవచ్చు గదా.

మొత్తానికి సరూర్‌నగర్ సభ వేదికపై రాహుల్, రేవంత్‌లలో ఎవరినుంచి కూడా, 13 హామీల భవిష్యత్తు ఏమిటో తెలంగాణ ప్రజలకు ఏమీ తెలియరాలేదు. అయితే, ఇందుకొక కొసమెరుపు ఉన్నది. వివిధ హామీలను కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తరహాలోనే దేశమంతా అందించగలదని రాహుల్‌గాంధీ ఉద్ఘాటించారు. ఆ విధంగా మనకాయన ఎండాకాలపు ఉక్కపోతలో కొంత వినోదం కలిగించారు. అందుకు కృతజ్ఞతలు.

ఆరు గ్యారెంటీలు, 13 హామీల వివరాల్లోకి ఇక్కడ పోవడం లేదు. దానిపై మీడియాలో, ప్రజల్లో, రాజకీయ వర్గాలలో సాగుతున్న ఎడతెరపి లేని చర్చ ఇప్పటికే అందరికీ విసుగు కలిగిస్తుండవచ్చు. అందువల్ల కాంగ్రెస్ పార్టీ ఈ నెల 3న తెలంగాణ కోసం 'పాంచ్ న్యాయ్' పేరిట (ఐదు న్యాయాలని తెలుగులో ఎందుకు అనలేరో తెలియదు) ప్రకటించిన ప్రత్యేక మ్యానిఫెస్టోలోని అంశాలను చూద్దాం. హైదరాబాద్‌కు ఐటీఐఆర్, కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, ఆంధ్రకు పోయిన ఐదు గ్రామాలు తిరిగి తెలంగాణకు ఇవ్వడం, (సీలేరు విద్యుత్తు ప్రాజెక్టు ప్రస్తావన మాత్రం లేదు) పాలమూరు-రంగారెడ్డికి జాతీయ హోదా, మేడారం జాతరకు జాతీయహోదా, హైదరాబాద్‌కు సుప్రీంకోర్టు బెంచ్ వంటివి వాటిలోని కొన్ని. ఇదిగాక యువత, రైతులు, మహిళలు, కార్మికుల వంటి వర్గాలకు రాయితీలు.

ఇవన్నీ బాగున్నాయి. కానీ, కాంగ్రెస్ నాయకత్వం తాము కేంద్రంలో అధికారానికి వచ్చి ఇవన్నీ చేసేముందు ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వాలి. ఈ అంశాలపై (సుప్రీంకోర్టు బెంచ్ మినహా) బీఆర్ఎస్ ఎంపీలు గత పదేండ్లుగా పార్లమెంట్‌లో గాని, బయట కేంద్రస్థాయిలో గాని కేంద్ర ప్రభుత్వాన్ని ఎన్నెన్నిసార్లు డిమాండ్ చేసినా కాంగ్రెస్ ఎంపీలు పెదవి విప్పనిది ఎందుకు? ఒకవేళ బీఆర్ఎస్‌తో కలిసి ప్రయత్నించటం తమకు రాజకీయంగా ఇబ్బందికరమైతే, ఆ పని రాష్ట్ర ప్రయోజనాల కోసం తమంతట తాముగా వేరుగా చేయవచ్చు గదా? దీన్నిబట్టి కలిగే అభిప్రాయం ఏమిటో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. కాంగ్రెస్‌కు ఈ లోక్‌సభ ఎన్నికలలో తెలంగాణ నుంచి వీలైనన్ని ఎక్కువ స్థానాలు కావాలి. అదీ రహస్యం. అందుకు తిరిగి మోసగించాలి. ఈ మాట మనం ఊహిస్తున్నది కాదు. ఆ ప్రత్యేక మ్యానిఫెస్టోలో వారు స్వయంగా లిఖితపూర్వకంగా అన్నదే. తెలంగాణలో గల 17 స్థానాలలో 15 గెలవడం ద్వారా తాము కేంద్రంలో అధికారానికి రాగలమనే ఆశాభావాన్ని వారు ప్రకటించారు. దీనిపై ఇంకా భాష్యాలు అక్కరలేదు.

చివరి అంశానికి వెళ్లేముందు ఒక విశేషాన్ని చెప్పుకోవాలి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెల 10వ తేదీన ఎన్నికల ప్రచారానికి వచ్చేరోజు తెలంగాణ ప్రభుత్వం ఒక పూర్తి పేజీ ప్రకటనను పత్రికలలో విడుదల చేసింది. అదే రోజు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా రాష్ట్రానికి వచ్చారు. ఆ ప్రకటన శీర్షిక ఆకర్షణీయంగా ఉంది. అది, 'ఏం మొఖం పెట్టుకొని వచ్చినవ్?' ఆ ప్రకటనలో మోదీకి 10 ప్రశ్నలున్నాయి. ప్రతి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తనంటివి, నల్లధనాన్ని మూడింతలు చేస్తివి; పదేండ్లలో 20 కోట్ల ఉద్యోగాలిస్తనంటివి 45 ఏండ్లలోనే అత్యధికంగా నిరుద్యోగాన్ని 42 శాతం పెంచితివి; రైతుల ఆదాయం డబుల్ చేస్తనంటివి రుణభారాన్ని రెట్టింపు చేసి లక్షల మంది రైతుల ఆత్మహత్యలకు కారణమైతివి; ధరలు తగ్గిస్తనంటివి, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసరాలపై భారాన్ని మూడు రెట్లు పెంచితివి; మొదలైనవి మొత్తం 10 ప్రశ్నలున్నాయి. అవన్నీ ఎంతో విలువ గల ప్రశ్నలనటంలో సందేహం లేదు. అందుకు కాంగ్రెస్‌ను అభినందించాలి.

కానీ, ఆ తర్వాత ఒక చిక్కు మొదలవుతుంది. ప్రకటన చివరన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల ఫొటోలు, వాటికింద 'మార్పు మొదలైంది' అనే వాక్యం కన్పిస్తాయి. చిక్కు ఏమంటే, ఆ వాక్యం 'మార్పును మొదలుపెడుదామనుకుంటున్నాం' అని రాస్తే సమంజసంగా ఉండేది. ఎందుకంటే ఇదే 10వ తేదీ వరకు గ్రామాలలో, పట్టణాలలో ఏ వర్గం ప్రజలను కాంగ్రెస్ వాగ్దానం చేసిన 'మార్పు'ను గురించి ప్రశ్నించినా, వారి నుంచి సాధారణ విమర్శల నుంచి, రాయలేని దుర్భాషల వరకు వినవస్తున్నాయి. ఇదే ప్రకటనలో మరొకవైపు ఖర్గే, సోనియా, రాహుల్‌గాంధీల ఫొటోలున్నాయి. వీరందరూ అసెంబ్లీ ఎన్నికల హామీలు 100 రోజులలో అమలవుతాయని తమ వైపు నుంచి కూడా ఎంతో గట్టిగా హామీ ఇచ్చినవారే. అమలుకానివాటిని అమలు చేయించకపోగా అమలైనాయంటూ తమ వంతు అబద్ధాలు తాము చెప్పున్నవారే. తాజాగా సదరు అబద్ధాలను రాహుల్ సరూర్‌నగర్‌లో గురువారం నాడు మరోసారి చెప్పగా, శుక్రవారం రోజు హైదరాబాద్ వచ్చిన ఖర్గే కూడా అదే చేశారు. నిజానికి 'ఏ మొఖం పెట్టుకొని వచ్చినవ్?' అని మోదీకి కాంగ్రెస్ వేసిన ప్రశ్నకు పక్క పేజీలో, 'ఏ మొఖం పెట్టుకొని వచ్చింద్రు' అంటూ కాంగ్రెస్ వారికి తెలంగాణ ప్రజల ప్రశ్నలతో మరొక ప్రకటన రావలసింది. అప్పుడు రెండు విధాలైన ప్రశ్నలు కూడా సరైనవి అయ్యేవి.

పోతే, సరూర్‌నగర్ వేదికగా రాహుల్‌గాంధీ తెలంగాణకు, మొత్తం దేశ ప్రజలకు కూడా కొన్ని హామీలిచ్చారు. అందులో, తెలంగాణ వలె మొత్తం దేశంలో కూడా అన్నింటికన్న ముందు రైతులకు రుణమాఫీ చేస్తామన్నది ఒకటి! మోదీ ప్రభుత్వం ధనికులకు మాఫీ చేసిన 16 లక్షల కోట్లను తాము పేదల బ్యాంకు ఖాతాల్లో వేస్తామని, కేంద్ర ప్రభుత్వంలో ఖాళీగా ఉన్న 30 లక్షల ఉద్యోగాలను ఆగస్టు 15 నుంచి భర్తీ చేస్తామని, బడుగు, బలహీనవర్గాల వారి లెక్కలు తేల్చి వారిలో కోట్లాది మందిని లక్షాధికారులు చేయగలమని, పేద మహిళలకు ఏడాదికి లక్ష రూపాయలు, కోట్లాది పేద కుటుంబాల ఖాతాల్లో ప్రతి నెల రూ.8500 జమ చేయటంతో సహా అనేకం చెప్పారాయన.

ఈ చర్యలన్నింటితో తెలంగాణలో, మొత్తం భారతదేశంలో కూడా పేదరికమన్నది 'ఒక్క దెబ్బతో' మటుమాయమవుతుందని ప్రకటించారు రాహుల్‌గాంధీ. అయితే ఆయన ఒక తెలివైన పనిచేశారు. వీటన్నింటి అమలుకు తెలంగాణలో వలె గడువు ఏదీ పెట్టలేదు. అదేవిధంగా, వాటి అమలు బాధ్యత తనది అంటూ తెలంగాణ విషయంలో వలె ప్రకటించలేదు. అందుకు తెలంగాణ ప్రజలు, భారతదేశ ప్రజలు కూడా ఆయనకు కృతజ్ఞులై ఉండాలి.

ప్రస్తుతం ప్రపంచాన్ని శాసిస్తున్నవి రాజకీయాలైతే.. ఆ రాజకీయాలను శాసించేది మాత్రం ఓటు. అధికార పార్టీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలా? వద్దా? విపక్ష పార్టీ అధికారంలోకి రావాలా? మళ్లీ ప్రతిపక్షంలోనే కూర్చోవాలా? అనేది నిర్ణయించేది ఆ ఓటరే. ఓటరు తీర్పుపైనే రాజకీయ పార్టీలు, నాయకుల రాత, దేశ భవితవ్యం ఆధారపడి ఉన్నది. ఈ తరుణంలో దేశంలో ఏప్రిల్ 19న మొదలైన సార్వత్రిక ఎన్నికలు నాలుగో దశకు చేరుకున్న విషయం విదితమే. మరి ఈసారి ఓటరు తీర్పు ఎలా ఉండనుంది? ఇండియా కూటమా? ఎన్డీయేనా? లేదా సంకీర్ణమా అనేది ఆసక్తికరంగా మారింది.

ఓటరు తీర్పు సంకీర్ణమే!

తుంగ బాలు
99859 30246

సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందు ఈసారి కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది? బీజేపీనా, కాంగ్రెస్సా? లేదా ఎన్డీయేనా, ఇండియా కూటమా? అనే ఆలోచనలో ప్రజలు ఉన్నారు. కానీ, ఇప్పుడా పరిస్థితి లేదు. ఈ రెండు కూటములకు మరో కూటమి తోడైతే తప్ప కేంద్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పాటు చేయలేని పరిస్థితి ఏర్పడింది. గత 17 లోక్‌సభ ఎన్నికలను గమనిస్తే.. 1989 నుంచి ఇప్పటి వరకు ఏడుసార్లు కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడ్డాయని చరిత్ర చెప్తున్నది.

దేశంలో తామే అధికారంలోకి వస్తామని ఉత్తర ప్రగల్భాలు పలికిన జాతీయ పార్టీలు నేడు పెద్ద స్థాయి ప్రాంతీయ పార్టీల్లాగా మారిపోయాయి. కేంద్రంలో అధికారంలో ఉండగా కేంద్రీకృత ఆలోచనలతో రాష్ట్రాలకు ఉండే ప్రత్యేకతలను, ప్రాధాన్యతలను విస్మరించడం అందుకు ఒక కారణమైతే.. విపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రంపై గవర్నర్‌గిరి చేయడం, రాష్ట్రపతి పాలన విధించడం మరో కారణం. మరోవైపు అధికారంలో ఉన్నప్పుడు అవినీతి ఆరోపణలు, అసమర్థ పాలన, సాంప్రదాయ పద్ధతులు, చీలికలు, అసమ్మతి, అంతర్గత కుమ్ములాటలతో కాంగ్రెస్ అనునిత్యం సంఘర్షణలో ఉండిపోయింది. ఇండియా అంటే ఇందిరా, ఇందిరా అంటే